ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 18 | మే | 2024 | పేజీలు : 5

# బాలల హక్కులు, సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## కలెక్టర్ ప్రియాంక అల




*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 17, ప్రజాజ్యోతి*

బాలల హక్కులు, సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. బాలల సంరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాలల చట్టాల అమలు వంటి అంశాల్లో తీసుకొంటున్న చర్యలపై జిల్లా సంక్షేమ, మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో బాలల సంరక్షణ కేంద్రాల ద్వారా బాలలకు రక్షణ కల్పించడం జరిగిందన్నారు. వీరికి పూర్తిస్థాయిలో సంరక్షణ అందించి ప్రయోజకులను చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాలల భద్రత శ్రేయస్సుకు సంబంధించి ప్రభావితం చేసే సమస్యలపై

మిగతా 2లో..

- ఎక్కడ చూసినా శునకాల గుంపులే
- పాదాచారులు, వాహనదారులపై దాడులు...?
- వృద్ధులు, చిన్నారుల్లో భయాందోళన
- ఎరిగిన వీధి కుక్కల సంచారం
- అధికారులు చర్యలు తీసుకోవాలి
- పలువురు వేడుకోలు....

2 లో



# విచ్చల విడిగా... వీధి కుక్కలు..!



■ ఇల్లందు, ప్రజాజ్యోతి

కుక్కల బెడద తీవ్రంగా ఉంది. ఏ వీధిలో చూసినా కానీ శునకాలు గుంపులు గుంపులుగా కనిపిస్తున్నాయి. పాదాచారులు, వాహనదారులపై వాటి దాడులు ఎక్కువ వుతున్నాయి. దీంతో ఒంటరిగా బయటికి వెళ్లాలంటే వృద్ధులు, చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్లపై స్వైరవిహారం చేస్తున్న వీధి కుక్కలను అధికారులు నియంత్రించాలని పలువురు వేడుకుంటున్నారు. ఇటీవల తరచూ కుక్కల దాడిలో గాయపడి ఆసుపత్రిల పాలవుతున్న వారి సంఖ్య జిల్లా వ్యాప్తంగా పెరుగుతూ ఉంది. వీధి కుక్కల దాడికి గురై గాయపడిన వారు తప్పనిసరిగా రేబిస్ ఇంజక్షన్ వేయించుకోవాలి. ఇల్లందుతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ వైద్యశాలలో రేబిస్ ఇంజక్షన్లను అందు బాటులో ఉంచడం జరిగింది. కుక్కలు దాడి చేస్తే తప్పనిసరిగా రేబిస్ ఇంజక్షన్ తీసుకొని పక్షంలో వ్యాధి ముప్పు పొంచి ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ మధ్యకాలంలో వీధి కుక్కల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఎక్కడ చూసినా అవే కనిపిస్తున్నాయి. వీధి కుక్కలను నియంత్రించాల్సిన మున్సిపల్ అధికారులు విఫలమయ్యారనే విమర్శలు లేకపోలేదు.

# పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి

- ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
- నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఎస్

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 17, ప్రజాజ్యోతి*

ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌళిక సదుపాయ పనులు గ్రౌండ్ చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌళిక వసతుల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, పాఠశాలలను పున ప్రారంభించేందుకు

మిగతా 2లో..



(మొదటి పేజీ తరువాయి)

మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని, ఆ లోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పని సరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు పెయింటింగ్ వేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన చోట పెయింటింగ్ పనులు సైతం చేపట్టాలని, మంజూరు చేసి ఇప్పటి వరకు గ్రౌండ్ కాని పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫామ్ జిల్లాలకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్టలు చేరాయని, మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్టలు చేరతాయని సిఎస్ తెలిపారు.

# పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి



జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన గుర్తించిన స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాంలు కుట్టే ఆర్డర్ అందించాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పున ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారంలు అందించే విధంగా సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః ప్రారంభించాలని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా తహసిల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యు ల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. డిసెంబర్ 8న ప్రజావాణి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించామని, ఎన్నికల నేపథ్యంలో జూన్ 7 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు. ధాన్యం కొను గోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకో వాలని అన్నారు. ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పా లిన్లు అందుబాటులో పెట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా సత్వరమే కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కనీస మౌలిక సదుపాయాలైన టాయిలెట్లు, త్రాగు నీరు, చిన్న చిన్న రిపేర్ల పనులు పూర్తి చేస్తున్నామని, చేసిన పనులను నమోదు చేసి సకాలంలో బిల్లులు చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, సకాలంలో రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, డి సి ఓ రుక్మిణి, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, డిఎం సివిల్ సప్లై త్రినాథ్ బాబు, డి సి ఓ ఖుర్షీద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు, సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**కలెక్టర్ ప్రియాంక అల**

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఓపెన్ షెల్టర్స్‌లో ఆశ్రయం పొందుతున్న వీధి బాలల వివరాలను సేకరించి పూర్తిస్థాయి విచారణ జరిపిన అనంతరం తల్లిదండ్రులు, సంరక్షకులకు అప్పగించాలని, ఎవరూ ముందుకురాని అనాథలను బాలల గృహాలలో పూర్తి సంరక్షణ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బాలల గృహాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించాలన్నారు. పిల్లల సంరక్షణ, రక్షణ చట్టంలో పొందుపరిచిన బాలల హక్కులను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాలల రక్షణ, సంరక్షణ, బాల్యవివాహాల నిరోధం, బాల కార్మికుల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విద్యాచందన, డిడబ్ల్యూఓ విజేత, ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్, సంక్షేమ సమితిసభ్యులు, మరియు పోలీస్ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

**మణుగూరు ఏరియా టిబిజికెయస్ నాయకుల వినతి**

*మణుగూరు, మే 17, ప్రజాజ్యోతి:*




కొత్తగూడెం, ఇల్లందు ఏరియాల నుంచి ప్రతిరోజు మణుగూరు ఏరియాకు వస్తున్న సింగరేణి కార్మికులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మణుగూరు ఏరియా టిబిజికెయస్ ఇన్ చార్జి నాయకులు నాగెల్లి టిబిజికెయస్ నాయకులు మణుగూరు డిపో మేనేజర్ టి. స్వామికు వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు. కొత్తగూడెం, ఇల్లందు ఏరియా ల నుంచి మూడు షిఫ్ట్ లలో 300 మందికి పైగా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి విధులకు హాజరవుతున్నారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి రావడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మణుగూరు ఏరియా నుంచే రోజువారీగా విధులకు హాజరు కావాలని ఇటీవల యాజమాన్యం నోటీస్ ద్వారా కార్మిక వర్గానికీ తెలియ చేయడంతో కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనేక ఏళ్లుగా కొత్తగూడెం, ఇల్లందు ఏరియా లలో స్థిరపడి ఉండటం, తల్లిదండ్రుల ఆరోగ్య స్థితి గతులు,చిన్నారుల చదువులు లాంటి అనేక సమస్యలు ఉండడంవల్ల కొత్తగూడెం, ఇల్లందు ఏరియా ల నుంచే కార్మికులు రావలసిన పరిస్థితి ఎదురవుతుంది. ప్రైవేటు వాహనాల వల్ల ప్రమాదాలు జరుగుతాయని కార్మిక సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇన్ చార్జి నాయకులు నాగెల్లి శుక్రవారం నాడు మణుగూరు ఏరియా డిపో మేనేజర్ ను కలసి కొత్తగూడెం, ఇల్లందు ఏరియా ల నుంచి ఓ. సి 2,కొండాపురం భూగర్భ గని, ఓ సి 4, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్స్, కే. సి హెచ్ పి కి ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని వినతిపత్రు రూపంలో కోరడం జరిగింది అందుకు ఆర్టీసీ జిఎం సానుకూలంగా స్పందించి సాధ్యాసత్య పరిశీలించి సమస్యకు పరిష్కార మార్గం చూపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి, బంగారు పవన్ కుమార్, మునిగిల నాగేశ్వరరావు, సమర్పన్, గుగులోతు రమేష్, రవి, వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా వీధి కుక్కలు..!



*ఇల్లందు, మే 17, ప్రజాజ్యోతి:*

ఎక్కడా చూసిన, ఏ వీధిలో చూసిన మందలు మందలుగా వీధి కుక్కలే దర్శనమిస్తున్నాయి... వాటి ఉనికి నేడు ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది. చిన్నపిల్ల విషయంలో అయితే మరి ఘోరంగా వారిపై దాడి చేసి ప్రాణాలను సైతం తీస్తున్నాయి. ఎక్కువగా చెత్తకుప్పలు ఉన్న ప్రదేశాల్లో వీధి కుక్కలు దాడులు చేయడం జరుగుతున్నట్లు సమా చారం. చెత్త పోసేందుకు వెళ్లిన సమయంలో ఆ వ్యర్థాల్లోని ఆహారం కోసం కుక్కలు గుంపులుగా వచ్చి చేరుతున్నాయనేది తెలుస్తుంది. చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్న కానీ వీధి కుక్కల సంచారం ఆగడం లేదు.

**వీధి కుక్కలపై విస్తృత చర్చ**

ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా వీధి కుక్కల సమస్య భారత్ లో ఉంది. భారత్ లో ఏటా 15 లక్షల మంది కుక్కకాటుకు గురవుతున్నారని ఒక అంచనా. భారత్ లో రేబిస్ వ్యాధితో ఏటా 20 వేల మంది చనిపోతున్నారు. వీరిలో 40 శాతం మంది 15 ఏళ్ల లోపు వారే కావటం విశేషం. అయితే సమస్య తీవ్రంగా ఉందని తెలిసి కూడా ప్రభుత్వాలు కట్టడి చేయలేకపోతున్నాయనే అపవాదు లేకపోలేదు. భారతదేశం లో సుమారుగా 40 లక్షల లక్షలకు పైగా వీధి కుక్కలు ఉన్నట్లు సమా చారం. భారతీయులు కుక్కలకు ఆహారం వేసి పెంచి పోషిస్తుంటారు. కుక్కల సంఖ్య పెరగడానికి ఇది ఒక కారణమని చెప్పొచ్చు. రాత్రి సమయ ంలో వీధిలోకి వెళ్తే ఎక్కడబడితే అక్కడ కుక్కలు అరుపులు వినిపిస్తాయి. అవి ఎప్పుడు ఎలా దాడి చేస్తాయో ఊహించని పరిస్థితి. ఈ సమస్యను పరిష్కరించడం కష్టమనేది తెలుస్తుంది. ఎందుకంటే కుక్కలను చంపడం నేరం అలా అని వీటికి వ్యాక్సిన్ వేయించే ప్రయత్నం సైతం పూర్తిగా ఫలించడం లేదు. వీధి కుక్కల సమస్యకు పరిష్కారం లభించే వరకు పట్టణాలు,గ్రామాలు ప్రమాదంలో ఉన్నట్లేనని నిపుణులు చెబుతున్నారు.

**బజారు కుక్కలకు చంపడం నేరం**

వీధి కుక్కల సమస్యకు పరిష్కారం అనగానే అందరికీ వచ్చే మొదటి ఆలోచన వాటిని చంపేయడం అయితే ఈ పద్ధతి పాటించడానికి ప్రయత్నించిన చాలా దేశాలు విఫల మయ్యాయి. ఇండియాలో వీధి జంతువులను చంపడం చట్ట విరుద్ధ మైనా ఈ పద్ధతిని అనుసరించడం జరుగుతుంది. కుక్కల్లో గర్భధారణ సమయం రెండు నెలలే. అంతే కాకుండా అవి ఎక్కువ పిల్లలకు జన్మనిస్తాయి. అంటే ఏదైనా పట్టణం, గ్రామాల్లో వీటిని పూర్తి స్థాయిలో చంపేయాలంటే ఈ ప్రక్రియను రెండు నెలల్లోనే పూర్తి చేయాల్సి ఉంటుంది. లేకుంటే వీధి కుక్కల సంఖ్య గరిష్ట పరిమితికి చేరుకుంటుంది.

**సంతాన ఉత్పత్తి లేకుండా చేసే ప్రయత్నాలు**


వీధి కుక్కల సమస్యను ప్రపంచ ఆరోగ్య సంస్థ కొన్ని రకాల పరిష్కార మార్గాలను సూచించింది. అందులో ఒకటి పెంపుడు కుక్కలకు సంతానం కలగకుండా శస్త్ర చికిత్స చేయిం చాలి. రెండోది పెంపుడు జంతువుల నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. తద్వారా వీధి కుక్కల సంఖ్యను కొంతమేర నియం త్రించవచ్చన్న ఆలోచనకు వచ్చినట్టు తెలుస్తుంది. ప్రభుత్వాలు ప్రస్తుతం ఇదే పని చేస్తున్నట్లు స్పష్టమవుతుంది. వీధి కుక్కల సమస్య చాలా పెద్దదనే చెప్పొచ్చు. కానీ ఎలా పరిష్కరించాలో మాత్రం అర్థం కాని సమస్యగా మారింది. వీటి బారిన పడి పిల్లలు, పెద్దలు కూడా ప్రాణాలు కోల్పోతు న్నారు. అలాగని వాటిని నిర్మూలిం చడం కూడా సాధ్యం కాని పని అనే చెప్పొచ్చు.

**ప్రాణాంతకంగా మారుతున్న రేబిస్**

కుక్కల నుండి మనుషులకు సోకే అత్యంత ప్రమాదకర వ్యాధి రేబిస్. ఈ వ్యాధికారక వైరస్ కుక్క కరిచినప్పుడు శరీరంలో లోకి ప్రవేశించి నాడీ వ్యవస్థ ద్వారా మెదడుకు చేరి ప్రాణాంతకంగా మారుతుంది. కుక్కలు కరిచిన రెండు మూడు నెలల తర్వాత, ఒక్కోసారి ఏడాది తరువాత కూడా రెబిస్ తో మరణించిన దాఖలా లు ఉన్నాయని పశుసంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు. శరీరం లో కుక్క కరిచే ప్రాంతాన్ని బట్టి ఈ వైరస్ సోకే వ్యవధి ఉంటుందని వైద్యులు అంటున్నారు. చెత్తకుప్పల వద్ద జరిగే ఘర్షణలలో ఒక కుక్క నుంచి మరో కుక్కకు కూడా రేబిస్ వ్యాప్తి చెందుతుందని గుర్తించినట్లు పశు వైద్యులు చెబుతున్నారు.

**కుక్కలకు ఏమైనా జబ్బుల వల్లనే దాడులా..**

కుక్కలు ఎప్పుడు ఎలా ఎవరిని దాడులు చేస్తాయో తెలియని పరిస్థితి. కొన్ని కుక్కలు సరిగ్గా ఆహారం లేకపోవడం, మరి కొన్ని కుక్కలు ఆరోగ్య సమస్యల వల్ల దాడులు చేస్తున్నాయా అనేది తెలియాల్సి ఉంది. వీధి కుక్కల్లో మాత్రం వింత ప్రవర్తన వచ్చినట్లు అందుకే అలా దాడులు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా కుక్కల నివారణకు ఏదో ఒకటి చేయని పక్షంలో మరెన్నో దాడులు జరిగే పెను ప్రమాదం లేకపోలేదు. అధికారులు త్వరగా ఆ దిశగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



# మాట నిలుపుకోని కాంగ్రెస్ ప్రభుత్వం









**ఇల్లందు, మే 17, ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి మాట నిలుపుకోలేదని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా రాష్ట్రంలోని రైతులను గోసపుచ్చుకుంటున్న సర్కార్ కు వ్యతిరేకంగా బిఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు శుక్రవారం ఇల్లందులోని జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వానకాలం నుంచి ధాన్యానికి బోనస్ ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు. ఇప్పుడు కేవలం సన్నధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని సీఎం రేవంత్ మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. రైతుల హక్కులను కాపాడేందుకు వారికి అండగా నిలిచేందుకు బిఆంఎస్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే క్వింటాలకు రూ. 500 ధాన్యానికి బోనస్ చెల్లిసామని దొంగ హామీలు ప్రకటించిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అవసరం తీరగానే నాలుక మడత వేసి లోక్ సభ ఎన్నికలు ముగిసి ముగియగానే బోనస్ పై నాలుక మర్లేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరు సరి కాదని విమర్శించారు. పోలింగ్ ముగిసిన తెల్లారే వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించి ఇప్పుడు ప్రభుత్వం సన్నబడ్లకే బోనస్ అంటూ చేసిన తాజా ప్రకటన చేయడం సరి కాదన్నారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ఖాడించాలని కోరారు. రాష్ట్రంలో 90 శాతం మంది రైతులు దొడ్డు రకం వడ్లనే పండిస్తారని, ఈ విషయం తెలిసి కూడా సన్నవడ్లకే బోనస్ ఇస్తామని ఎట్లా ప్రకటిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కరువు అని కాంగ్రెస్ పార్టీ అంటేనే కరెంటు కోత అని నేడు ప్రత్యక్ష ఉదాహరణలు ఉన్నాయన్నారు. దొంగ హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్న వడ్లకు మాత్రమే అనే మాటను ఎన్నికలకు ముందు చెప్పి ఉంటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కు తుక్కు చేసే వాళ్ళని పేర్కొన్నారు. రైతుబంధు, రైతు భరోసా ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మిన రైతుల ఆశలు అడియాశలే కానున్నాయా అంటే అవుననే సమాధానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. నాటి కరోనా కష్ట కాలంలోని కూడా ఆనాడు ముఖ్యమంత్రిగా పని చేసిన కేసీఆర్ రైతన్నకు వెన్నుదండగా ఉంటూ రూ. 7 వేలకు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేశారని గుర్తు చేశారు. కెసిఆర్ పాలనలో ఏనాడు కూడా రైతన్నలు కష్టపడింది లేదని, రైతు పక్షపాతి టిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అన్నదాతను ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోవట్లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, నాయకులు లక్కినేని సురేందర్, సత్యనారాయణ, తాత గణేష్, గంగుల సత్యనారాయణ, బొమ్మెర వరప్రసాద్, దాస్యం ప్రమోద్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, అంతోటి అచ్చయ్య, మూడు కృష్ణ ప్రసాద్, మల్లంపాటి శ్రీనివాస్, పరుచూరి వెంకటేశ్వర్లు, ఖమ్మం పాటి రేణుక, 6వ వార్డు కౌన్సిలర్ తోట లలిత శారద, వల్లాల మంగమ్మ, ఘాజి, దేరంగుల పోశం, నెమలి ధనలక్ష్మి, సరిత, గంద్రాతి చంద్రావతి, లాల్ సింగ్, పివి కృష్ణారావు, అబ్దుల్ జబ్బర్, అబ్దుల్ నబి, గిన్నారపు రాజేష్, సాతాల హరికృష్ణ, హరి ప్రసాద్, నారపాక వసంత్, రాచపల్లి శీను, ఆధూరి రవి, సర్దార్, చాంద్ పాషా, పాలడుగు రాజశేఖర్, నెమలి నిఖిల్, లలిత్ పాసి, గడ్డి శీను, ఈదుల ముత్తయ్య, కుక్కరాము, తుంగపల్లి మహేష్, తాండ్ర నాగరాజు, చిన్నారి, రాజేష్, ఆధూరి ప్రసాద్, పుచ్చకాయల బాబు, శివ, ఇస్తారి, మూడు బాలు, బోడ ప్రసాద్, మూడు హనుమాన్, రాజేశ్వరి సురేష్, కమల, పరికపెల్లి రవి, కొంటూ రవికాంత్, పింకీ లోద్, ఎస్.కె అఫ్జల్, గండూరి వీరస్వామి, ఇమ్రాన్, ఏనుగుల ఐలయ్య, భద్రయ్య, బానోత్ లక్ష్మణ్, బానోత్ శీను, కీర్తి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించండి : లేళ్ల వెంకటరెడ్డి

**జూలూరుపాడు, మే, 17, ప్రజాజ్యోతి:**



ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ వరంగల్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్ట భద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త సైనికుల పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు లేళ్ల వెంకట రెడ్డి ఎ లుపునిచ్చారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తీన్మార్ మల్లన్న ను గెలిపిం చాలని పట్టభద్రులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి అభ్యర్థించారు.

## జమ్మికుంట చెరువు ఆక్రమణలను ఆపండి



**జూలూరుపాడు, మే, 17 ప్రజాజ్యోతి**

జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామంలో ఊరు చివర ఉన్న పూర్వ కాలం నాటి జమ్మికుంట చెరువు కొంతమంది అక్రమార్కుల చేతిలో ఆక్రమణకు గురవుతుంది. జమ్మికుంట చెరువు కింద 100 ఎకరాలకు పైగా పంట పొలాలు రైతులు సాగు చేసుకుంటున్నారు. ఇటీవల కొందరు అక్రమార్కుల కన్ను జమ్మికుంట పై పడిందని, బహుజన్ సమాజ్వాది పార్టీ మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు అన్నారు. ఈ మధ్యనే చెరువుల పండగ సందర్భంగా, వెంగన్నపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి చెరువులో పండగ కూడా చేయటం జరిగిందన్నారు. జమ్మికుంట చెరువును ఆక్రమణదారుల నుంచి కాపాడాలని బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తాసిల్దార్ కు మేమోరండం అందజేశారు.

## భారీ వర్షానికి కుప్పకూలిన పెంకుటిల్లు

**గుండాల, మే 17, ప్రజాజ్యోతి:**

గురువారం రాత్రి కురిసిన వర్షానికి పెంకుటిల్లు కుప్పకూలి పోయిన సంఘటన చోటుచేసుకుంది. గుండాల మండలం పోతిరెడ్డిగూడెం గ్రామంలో ఎట్టి అబ్బయ్య 55 పెంకుటిల్లు కుప్పకూలి పోయింది. పుట్టుకతో వికలాంగుడైన అబ్బాయి ఒంటరిగా జీవన సాగిస్తున్నాడు. తనకు వచ్చే పింఛన్ డబ్బులతో పొట్ట పోసుకుంటూ పెంకుటింట్లో జీవిస్తున్నాడు. గురువారం రాత్రి కురిసిన వర్షానికి నిద్రిస్తున్న సమయంలో ఇల్లు కూలిపోవడంతో గట్టిగా కేక వేయడంతో పక్కనే ఉన్న బంధువులు వచ్చి ఇరుక్కుపోయిన అబ్బాయిలను బయటకు తీయడంతో అబ్బాయికి ఎలాంటి ప్రాణం నష్టం జరగలేదు ఇంటి సామాను వంట సామాను బియ్యం తో పాటు బట్టలు తదితర వస్తువులు ఇంట్లో ఉన్నాయి.

**బక్కయ్యను ప్రభుత్వమే ఆదుకోవాలి : న్యూ డెమోక్రసీ**



ఇల్లు కూలిపోయి నా ఎత్తి అబ్బాయిలను ప్రభుత్వమే ఆదుకోవాలని న్యూ డెమోక్రసీ నాయకులు గుండాల ఎంపీపీ ముక్తి సత్యం జడ్పిటిసి రామక్క గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అబ్బాయి వికలాంగుడు కావడంతో తను ఎలాంటి పని చేసుకోడని తనను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

## తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి



**చర్ల, మే 17, ప్రజా జ్యోతి:**

ఈ నెల 27 వ తారీఖున జరగబోయే ఉమ్మడి వరంగల్ , ఖమ్మం,నల్గొండ, పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి తీన్మార్ మల్లన్న. చట్టసభల్లో ప్రజల కోసం పోరాటం చేసే వ్యక్తి,ప్రజల వాణి వినిపించాలంటే, తీన్మార్ మల్లన్న కు , పట్టభద్రులందరు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని,కాంగ్రెస్ పార్టీ చర్లమండల అధ్యక్షులు ఆవులు విజయ భాస్కర్ రెడ్డి పట్టభద్రులందరికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎంపీటీసీ మడకం పద్మజ, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కలిసిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ : నవీన్ రాథోడ్



**జూలూరుపాడు, మే 17, ప్రజాజ్యోతి**

జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ మాదాపూర్ వేదికగా హొటల్ దప్పల్లాలో నిర్వహించిన నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ల సమీక్షా సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో కలిసి భోజనం ఫోటో సెషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గాల వారగా ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి అందే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమ కెరటం

### - రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో మల్లన్న గెలుపుకు సహకరించండి.. భారతీ ప్రతాప్

**అశ్వారావుపేట, మే17, ప్రజాజ్యోతి:**



గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేద వారి పక్షాన ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమ కెరటం తీన్మార్ మల్లన్నని అటువంటి మల్లన్నకు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఘనమైన గెలుపును అందించేందుకు పట్టభద్రులు సహకరించాలని వేముల భారతి ప్రతాప్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో V6 న్యూస్ ఛానెల్‌లో వ్యంగ్య వార్తల బులెటిన్ "తీన్మార్ న్యూస్" వ్యాఖ్యాతగా తన ప్రయాణం ప్రారంభించిన నవీన్ అనతి కాలంలోనే తీన్మార్ మల్లన్నగా ప్రజల హృదయాలలో సుస్థిరస్థానం సంపాదించుకున్నారన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై నిత్యం పేద ప్రజల గొంతుగా మారి తన ఛానల్ ద్వారా అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ఖమ్మం, నల్గొండ, వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న పోటీ చేయడం నిరుద్యోగ యువతకు భరోసా కల్పించడమేనని ఆమె అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్న తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులందరూ ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు.

# చిన్నరావి గూడెంలో ఉచిత వైద్య శిబిరం



**మణుగూరు రూరల్, మే 17, ప్రజాజ్యోతి:**

సింగరేణి సేవా సమితి, వైద్య ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండల పరిధిలోని చిన్నరావి గూడెం గిరిజన గ్రామంలో గురువారం సింగరేణి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ డాక్టర్ రమణ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలతో పరిసర గ్రామాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో భాగంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఆదేశాల మేరకు మణుగూరు ఏరియా చినరావి గూడెం గ్రామం నందు గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు అధిక సంఖ్యలో చేసి వైద్య సేవలు అందుకోవడం విశేషం అన్నారు. సాధారణ సీజనల్ వ్యాధులతో పాటు బిపి షుగర్ వ్యాధిగ్రస్తులను పరీక్షించి ఆయా వ్యాధుల నివారణకు ఉచితంగా మందులు అందజేశారు.

# మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అశ్వారావుపేట, మే 17, ప్రజాజ్యోతి:**

మరమ్మతులు కారణంగా 33/11కేవీ నారంవారిగూడెం, నారాయణపురం సబ్ స్టేషన్ ల పరిధిలో గల పలు గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, అందువలన వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏడిఈ వెంకటేశ్వర్లు ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ఇల్లందు, మే 17, ప్రజాజ్యోతి:**

ఈనెల 27న జరగనున్న ఖమ్మం -వరంగల్ - నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీ తో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలును తెలియజేస్తూ పట్టభద్రులను ఓట్లు అడగాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, నాగిరెడ్డి, వీరాస్వామి గౌడ్, రమేష్ గౌడ్, విద్యాసాగర్, సత్యనారాయణ, వరలక్ష్మి, పార్టీ నేతలు గోచికొండ సత్యనారాయణ, పులిగళ్ళ గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వ్యాపారం...!

**ఎవరిని గుద్దిన ఏమి కాదు! మాకు అడ్డు ఎవరు... మమ్ముల్ని ఆపేదెవరు?**

**చర్ల మే 17 (ప్రజా జ్యోతి)**



చర్ల అంబేద్కర్ నగర్ లో గురువారం రాత్రి సుమారుగా తెల్లవారు జామునఒక రైతుకు చెందిన (గిత్త) ఎద్దును హైదరాబాద్ కళేబారాలకు తీసుకెళ్తున్నపశువుల లారీ గుద్దినది. చనిపోయిన పట్టించుకోని పశువుల వ్యాపారులు, రోడ్డుపైన పశువులను గుద్దిన, మనిషిని గుద్దిన , అడిగే వారు ఎవరూ లేరు అనే ధీమా, మాకు అడ్డు ఎవరు మా వ్యాపారాన్ని ఆపేదెవరు అనే ధీమా! చనిపోయిన పశువునురోడ్డు మీద వదిలి వెళ్లిన్నారు. అర్ధరాత్రి అంబేద్కర్ నగర్ లో పశువులను ఎక్కించడం వలన వచ్చే శబ్దాలకు ,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు, భయభ్రాంతులకు గురువుతున్నారు. పశువుల వ్యాపారస్తులకు ఎన్నిసార్లు చెప్పినా పెడచెవున పెడుతున్నారు. మీకుదిక్కున చోట చెప్పుకోండి ఎవరు మమ్మల్ని ఏం చేయరు అనే నిర్లక్ష్యంగాసమాధానం ఇస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు ఇండ్ల ముందున్న పశువుల లోడింగ్ ను వేరే చోటికి మార్చవలసిందిగా, ప్రజలు తెలియజేశారు. లేని పక్షంలో ఆందోళన చేపట్టే ఉద్దేశంలో ఉన్నారు అన్ని సమాచారం.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

**గుండాల, మే 17, ప్రజాజ్యోతి**



మండల కేంద్రంలో బతుకమ్మ ఘాట్ వద్ద శుక్రవారం మండలంలోని విశ్వబ్రాహ్మణులు (పంచ వృత్తులు) తమ కుల దైవమైన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331 వ ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వకర్మ జెండాను ఎగురవేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షులు మాజోజు చంద్రాచారి మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి వారు ఎంతో అద్భుతమైన శక్తి కలిగిన వారని, స్వామి వారు భవిష్యత్తులో జరగబోయే సంఘటనలను తన దివ్య దృష్టితో ముందుగానే చూసి కాలజ్ఞానం ద్వారా తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలిశాల రవి, వెలిశాల రమేష్, మాజోజు నర్సింహా చారి, కొనపర్తి దుర్గా చారి, కందుకూరి హనుమా చారి, వెలిశాల శ్రీను, కొనపర్తి వెంకటేశ్వర్లు, దోనోజు వెంకటాచారి, వెలిశాల నరేష్, మాజోజు వెంకటేష్, వెలిశాల కిరణ్, వెలిశాల రాకేష్, కోడూరి పాపా చారి, వెలిశాల సత్యం, దోనోజు శశిధర్, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331 వ ఆరాధన మహోత్సవం

**భద్రాచలం, మే 17, ప్రజా జ్యోతి**



భద్రాచల పుణ్యక్షేత్రంలోని గోల్డ్ స్మిత్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ గోవింద మాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331వ ఆరాధన మహోత్సవం ఈరోజు అనగా 17-5-2024 శుక్రవారం నాడు ఎంతో భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే గారు తెల్లం వెంకట్రావు గారు విచ్చేశారు. అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అనుగోజు నాగభూషణం, కార్యదర్శి ముగడ హరినాథ్, కోశాధికారి ఆలేటి వెంకట నాగేశ్వరరావు చారి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అనుగోజు నరసింహ చారి, కార్యదర్శి పెద్దోట సత్యనారాయణ, కోశాధికారి త్రివిక్రమ్, దార్ల బ్రహ్మానందం కేతినేని లలిత, బి.వెంకటరెడ్డి,మాధవరెడ్డి, అప్పారి రాము బొద్దోజు శ్రీను కె.రాము కమిటీ సభ్యులు కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆరాధన మహోత్సవం

**టేకులపల్లి, మే 17, ప్రజాజ్యోతి:**



టేకులపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు పవన్ కుమార్ ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# కనీస వేతనాలు తక్షణమే నిర్ణయించాలి




**ఇల్లందు, మే 17, ప్రజాజ్యోతి:**

రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాలను ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న నిత్యవసర వస్తువుల ధరలను పరిగణలోకి తీసుకొని తక్షణమే నిర్ణయించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విఠల్ రావు భవన్ లో జరిగిన మహాసభలో వారు మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుంచి వేతనాలను పెంచక పోవడం వల్ల జరిగిన నష్టాన్ని పరిగణలోకి తీసుకొని శాస్త్రీయంగా కనీస వేతనాలను నిర్ణయించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా విడుదల చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్ లో పొందుపరిచిన వేతనాల ప్రతిపాదన సక్రమంగా లేదని, తక్షణమే దానిని ఉపసంహరించుకొని 2021 జూన్ నెలలో విడుదల చేసిన జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను చెల్లించాలని కోరారు. రాష్ట్రంలో పనిచేస్తున్న అనేక రంగాల కాంట్రాక్ట్ కార్మికులతో పాటు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు వేలాదిమంది పనిచేస్తున్నారని, అరకొర వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పలువురు కాంట్రాక్టు వాటర్ సప్లయ్, హౌస్ కీపింగ్ కార్మికులు ఎఐటియుసిలో చేరగా వారికి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ నెల 19న ఇల్లందులో జరగనున్న ఎఐటియుసి డివిజన్ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, ఐతా శ్రీరాములు, రవిశంకర్, సుమన్, మోహన్, కనకతార, ఎల్లవ్వ, జమున, రాజశేఖర్, శివయ్య, చెరుకు సారయ్య పాల్గొన్నారు.

# ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తులు

**పాల్వంచ, మే 17, ప్రజాజ్యోతి:**

పాల్వంచ నీట్స్ ఐటిఐ లో ప్రవేశానికి 2024 – 2025 సంవత్సరానికి ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ దేవీలాల్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి పాసై ఉండి, ఐటిఐలో చేరాలి అనుకున్న వారు ఆన్లైన్ వెబ్ సైటు నందు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు అప్లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఐటిఐలో చేరాలనుకున్నవారు పదో తరగతి పాస్ అయి మే ఒకటి 2024 నాటికి 14 సంవత్సరాలు నిండి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. నీట్స్ ఐటిఐ లో ఎలక్ట్రిషన్ 80 సీట్లు, ఫిట్టర్ 40 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. పూర్తి వివరాలకు 8985848939 ఫోన్ నెంబర్ కు సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.



# సకాలంలో నిధులు చెల్లిస్తాం : ఐటిడిఏ పీఓ ప్రతిక్ జైన్

భద్రాచలం, మే 17, ప్రజా జ్యోతి.





గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల ,వసతి గృహాలకు జిసిసి ద్వారా సరఫరా అవుతున్న డైట్ సామాన్లు మరియు కాస్మోటిక్ సంబంధించిన నిధులు సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శుక్రవారం నాడు తన ఛాంబర్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జిసిసి మేనేజర్లతో ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలకు సరఫరా అవుతున్న నిత్యవసర సరుకులు కాస్మోటిక్ సంబంధించిన వస్తువులపై దానికి సంబంధించిన నిధుల గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కొరకు జిసిసి ద్వారా సరఫరా అయ్యే అన్ని వస్తువులకు సంబంధిత ఏటిడివోల ద్వారా మరియు సొసైటీల పర్యవేక్షణలో చేరవేయడం జరిగిందని, వారి ద్వారానే వాటికి సంబంధించిన బిల్లులన్నీ జిసిసికి చెల్లించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జీసీసీకి పాఠశాలకు సంబంధించిన బకాయిలు ఏమీ లేవని కానీ ఆదివాసి గిరిజన మహిళలు ఎం ఎస్ ఎం ఈ యూనిట్ ద్వారా తయారు చేసే షాంపూలు, సబ్బులు సంబంధించిన నిధులు భద్రాచలం జిసిసి ద్వారా పెండింగ్లో ఉన్నందున వెంటనే వాటికి సంబంధించిన పైకమును యూనిట్ మహిళలకు అందించాలని డిఎంజిసిసికి ఆదేశించారు. ఇకముందు ఎం ఎస్ ఎం ఈ యూనిట్ మహిళలు తయారు చేసే వస్తువులకు సంబంధించి బిల్లులు ఏవి పెండింగ్లో ఉంచకుండా వారికి సకాలంలో డబ్బులు అందించాలని ఆయన అన్నారు. అనంతరం గిరిజన గ్రామాలలోని ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలకు గిరిజన విద్యార్థుల సంక్షేమం కొరకు నవ లిమిటెడ్ సంస్థ ద్వారా డ్యూయల్ డెస్క్ బల్లలు, డైనింగ్ హాల్ ,కంప్యూటర్లు సరఫరా చేయడానికి ముందుకు వచ్చినందున ఆ సంస్థ వారిని అభినందిస్తూ సర్వారం ,రొంపేడ్ , ఉంజుపల్లి,పాల్వంచ, బూర్గం పాడులలో నడుస్తున్న ఆశ్రమ పాంశాలలకు అందించాలని ఆ సంస్థ చీఫ్ మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిఎంజిసిసి విజయకుమార్, ఎడి అగ్రికల్చర్ భాస్కరన్, నవ సంస్థ చీఫ్ మేనేజర్ పేద కృష్ణ,ఏటీడీవోలు నరసింహా రావు, రూపా దేవి, చంద్రమోహన్, జిసిసి మేనేజర్లు పాల్గొన్నారు.

# పట్టభద్రులకు ఉద్యోగ ఫలాలు అందాలి: మిమిక్రీ రమేష్

భద్రాచలం, మే 17, ప్రజా జ్యోతి.



చదువుకున్న పట్టభద్రులకు ఉద్యోగ ఉపాధి సౌకర్యాలు కల్పించాలని, ఎమ్మెల్సీగా తనకు ఒక్క అవకాశం ఇస్తే పట్టభద్రులకు ఉద్యోగ ఫలాలు అందేలా తనదైన శైలిలో ప్రయత్నిస్తానని ప్రముఖ అంతర్జాతీయ, సినీ మిమి క్రీ కళాకారులు, ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల స్వతంత్ర అభ్యర్థి మిమిక్రీ రమేష్ వెల్లడించారు. భద్రాచలంలో శుక్రవారం ఆయన పర్యటించారు. భద్రాచలం రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాత్రికేయ సమావేశంలో మాట్లాడారు. రాజకీ యాలకతీతంగా తాను స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో దిగానని తెలిపారు. ఈ మూడు జిల్లాల పరిధిలో ఉన్న గ్రాడ్యుయేట్స్ తో తనకు చక్కని సంబంధాలు ఉన్నాయని వెల్లడించారు. చదువుకున్న నిరుద్యోగులు ఎంత గానో ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలు తనకు తెలుసని పట్ట భద్రుల సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో ప్రవేశించడానికి పట్ట భద్రులు తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. భద్రాద్రి రాముని దీవెనలతో తాను ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుస్తానన్న నమ్మకం తనకుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, పేదల సంక్షేమం కోసం, యువత బాగు కోసమే తాను ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో దిగానని తెలిపారు. తనకు అందరితో పరిచయాలు ఉన్నాయని, తాను గెలిస్తే తప్పకుండా యువత అభివృద్ధికి పెద్దపీట వేస్తానని తెలిపారు. విద్యారంగంలో ఇంకా చక్కని మార్పులు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. నిరుద్యోగ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనేకమంది యువత డిగ్రీ, పీజీ పట్టా పుచ్చుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక పడరాని పాట్లు పడు తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతం కంటే చదువుకునే వారి సంఖ్య బాగా పెరిగిందని, కానీ అందుకు తగ్గ ఉద్యోగ ఉపాధి అవకాశాలు మా త్రం పెరగటం లేదని, పెద్ద సంఖ్యలో నోటిఫికేషన్లు విడుదల చేసి యువతను ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని ఆయన డిమాండ్ చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన సీరియల్ నెంబర్ 31 లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో రమేష్ మిత్రులు ఎస్.కె అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి






పాల్వంచ, మే 17, ప్రజాజ్యోతి:

పాల్వంచ పట్టణ పరిధి అంబేద్కర్ సెంటర్ లోని ఓ ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ యజమాని పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతి రాంబాబు నాయక్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కోడిపుంజుల వాగు, పూసల తండా, కరకవాగు, పునుకుల, పెద్ద తండా, దుబ్బ తండా గ్రామ రైతులకు ఆ ఎరువుల వ్యాపారి నకిలీ విత్తనాలు విక్రయం చేసి అమాయక గిరిజన లంబాడి రైతులకు ఓ సీడ్స్ పేరుతో ఉన్న నకిలీ వరి విత్తనాలను రైతులను నమ్మించి మాయ మాటలు చెప్పి ఎకరానికి 40 నుంచి 50 బస్తాల ధాన్యం పండుతుందని విక్రయించారు. కానీ పంట పూర్తి అయిన సమయంలో రైతుల చేతికి కేవలం ఎకరానికి 10 నుంచి 12 బస్తాలు మాత్రమే పండిందని ఒక్కొక్క రైతులకు ఎకరాకు 35 వేల రూపాయలు నష్టం వచ్చిందని తద్వారా రైతులు అనేక రకాలుగా ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అనేక మాయ మాటలతో అమాయక గిరిజనలకు నకిలీ విత్తనాలు విక్రయించిన ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ యజమాని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అదే విధంగా న్యాయం కోసం తన దుకాణం వద్దకు వెళ్ళిన రైతులు పై కులం మత పేరుతో దూషించినందుకు, నలుగురిలో అవమానపరిచినందుకు వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రస్ సిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల రైతులు సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు గూగులోత్ బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : అదనపు కలెక్టర్ వేణుగోపాల్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 17, ప్రజాజ్యోతి



ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణు గోపాల్ ఆదేశించారు. పరీక్షల నిర్వ హణపై శుక్రవారం ఐడిఓసి లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు పరీక్షలు జరుగు తాయని, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొత్తగూడెం జిల్లాలో 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు అవుతాయని, నిర్ణీత తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2. 30 గంటల నుంచి 5. 30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల వద్దకు విద్యార్థులు ముందుగానే చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలలోకి సెల్ ఫోన్ లు,స్మార్ట్ వాచ్ లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు తాగునీరు అందుబాటులో వుంచాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్నటువంటి జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని ఆయన ఆదేశించారు. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 5408 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 2,726 మంది విద్యార్థులు హాజరు కానున్నారని అదనపు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, జిల్లా వైద్య శాఖ అధికారి శిరీష మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కి పూర్వ వైభవం తెస్తా : ఏనుగుల రాకేష్ రెడ్డి





భద్రాచలం, మే 17, ప్రజా జ్యోతి.

మే 27వ తేదీన జరగనున్న ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డి భద్రాచలం పట్టణంలోని రెడ్డి సత్రం నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టభద్రు లందరు ఎన్నికల్లో ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అయన కోరారు. ఆయన మాట్లాడు తూ ఈ ఎన్నికలలో చారిత్రాత్మక మైన తీర్పు ఇవ్వాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని, పట్టభద్రుల చేతుల్లోనే ఈ బాధ్యత ఉంది. పట్ట భద్రుల ఆశీర్వాదం తోనే రెండు పర్యాయాలు ఎమ్మె ల్సీ అభ్యర్థి ఎన్నిక జరిగింది అని,కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి మోసం చేసింది అని,మంది పెళ్ళి ళ్ళలో మంగళ హారతి పట్టి షోలు చేస్తున్న పార్టీ కాం గ్రెస్ పార్టీ అని,ప్రశ్నించే గొంతును మాత్రమే మం డలి కౌన్సిల్ కి పంపించండి అని , బి. ఆర్.ఎస్ అభ్య ర్థిగా తనను గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి సమస్యలు పరిష్కరిస్తానని,సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తి ని అని,ఒక్క అవకాశం ఇచ్చినట్లు అయితే తిరిగి బి. ఆర్. ఎస్ పార్టీ కి పూర్వ వైభవం తీసుకు రావడానికి ఉడతా సహాయం చేస్తాను అని,పట్టభద్రులు తనను గెలిపిస్తే ప్రతి ఒక్కరూ గల్లా ఎగుర వేసుకుని సమాజంలో తలెత్తుకు తిరిగేలా తాను పనిచేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వృద్ధి రాజు రవి చంద్ర,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు,మనే రామకృష్ణ , తాండ్ర వెంకటరమణరావు,బుచ్చయ్య,అన్నే సత్యా లు, పడిసిరి శ్రీనివాస్,ఆకోజు సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.